ప్రత్యక్ష సాక్షి

RNI No.APTEL/2011/38267

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 16 సంచిక : 081 బుధవారం 07-10-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-

రాజన్న ఆలయంలో కోడెల సంరక్షణ ఏదీ?..
విప్, ఎంపీలపై కవిత తీవ్ర ఆగ్రహం..

శ్రీహరి ప్రత్యక్ష సాక్షి వేములవాడ

తెలంగాణ రక్షణ సేన నాయకురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం వేము లవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో పలు కీలకమైన ప్రాంతీయ, సాగునీటి, మరియు ఆలయ అభివృద్ధి అంశాలను ప్రస్తావించారు. చారిత్రాత్మక నేపథ్యం కలిగిన వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని దర్శించుకుని, స్వామివారికి కోడె మొక్కులు చెల్లించిన అనంతరం ఆమె విలేకరు లతో మాట్లాడారు. ద్వాపర యుగంలో శ్రీకృష్ణుడు తన భార్యలతో కలసి వేముల వాడకు వచ్చి, జాంబవతికి సంతాన ప్రాప్తి కలగాలని కోడె మొక్కు చెల్లించిన ఆధ్యాత్మిక చరిత్ర ఇక్కడికి ఉందని గుర్తుచేశారు. నాటి నుండి నేటి వరకు తెలం గాణ ప్రజలందరూ రాజన్నను తమ కొంగు బంగారంగా భావించి కోడె మొక్కులు సమర్పిస్తుంటా రని, తాము కూడా రాష్ట్ర ప్రజల క్షేమం కోరి మొక్కు చెల్లించామని తెలిపారు. ?అయితే, భక్తులు ఎంతో నిష్ఠతో స్వామివారికి సమర్పించే కోడెల పట్ల ఆలయ యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తోందని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. కోడెలకు సరైన పశుగ్రాసం, ఆహారం మరియు నీరు అందించకపోవడం వల్ల అవి చనిపోతున్నాయని, ఆఖరికి చనిపోయిన తర్వాత కూడా శాస్త్రోక్తంగా చేయాల్సిన అంత్యక్రియలను కూడా నిర్వహించడం లేదని మండిపడ్డారు. స్థానిక ఎంపీ బండి సంజయ్ ప్రతి చిన్న విషయానికి దేవుడి పేరుతో మాట్లాడతారని, ఆలయం లో కంటిముందే జరుగు తున్న ఈ కోడెల నిర్లక్ష్యంపై నోరు విప్పాలని ఆమె డిమాండ్ చేశారు. కోడెలకు మెరుగైన ఆహారం,



వసతులు కల్పించి, వాటి సంరక్షణ బాధ్యతను పటిష్టంగా చేపట్టాలని ఆలయ అధికారులను, రాజకీయ నాయకులను కోరారు.

?ఆలయ పునర్నిర్మాణం మరియు అభివృద్ధి పనుల నిధులపై మాట్లాడుతూ, రాజన్న ఆలయానికి ?250 కోట్ల రూపాయల నిధులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అయితే, ఈ నిధులతో నిర్మాణాలు మొత్తం కాంక్రీట్‌తో చేపట్టడం ఎంతమాత్రం సరికాదని స్పష్టం చేశారు. కాంక్రీట్ కట్టడాలు ఎక్కువ కాలం నిలబడవని, ఆగమశాస్త్రం ప్రకారం కృష్ణశిలతో (రాతి నిర్మాణం) శతాబ్దాల పాటు తరతరాలు నిలిచిపోయేలా నిర్మాణాలు చేయాలని తెలంగాణ రక్షణ సేన పక్షాన డిమాండ్ చేశారు. సరైన శిల్పులు, ఆగమశాస్త్ర నిపుణులు, నిధులు అందుబాటులో ఉన్నందున తాత్కాలిక కాంక్రీట్ నిర్మాణాలను పక్కనబెట్టి, శాశ్వత రాతి కట్టడాలనే చేపట్టి ఆలయ ప్రాశస్త్యాన్ని కాపాడాలని కోరారు. రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే ఇరిగేషన్ పనులపై దృష్టి సారించాలని కవిత డిమాండ్ చేశారు.





వరద ముంపునకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం..
వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా 57వ డివిజన్‌లోని సమ్మయ్యనగర్, గోకుల్‌నగర్ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. డివిజన్‌లో సుమారు రూ. 2.52 కోట్ల నిధులతో అంతర్గత రోడ్లు, సైడ్ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థా పన చేసి పనులను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అభివృద్ధి పనులను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ప్రారంభించి, నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా గోకుల్‌నగర్, సమ్మయ్యనగర్‌తో పాటు పరిసర కాలనీల్లో వర్షాకాలంలో ఏర్పడుతున్న వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడమే లక్ష్యంగా డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రెండు వైపుల నుంచి వచ్చే వరద నీటితో ముంపు

అంబేద్కర్ విగ్రహం వైపు నుంచి వచ్చే వర్షపు నీరు, సుబేదారి పోలీస్ స్టేషన్ వైపు నుంచి వచ్చే నీరు గోకుల్‌నగర్ చౌరస్తా వద్ద కలిసిపోవడంతో ప్రతి వర్షాకాలంలో గోకుల్ నగర్‌తో పాటు పరిసర కాలనీలు నీట మునిగే పరిస్థితి ఏర్పడుతోందని ఎమ్మెల్యే వివరించారు. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు సమగ్ర డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన రోడ్లు, సైడ్ డ్రైనేజీ పనులను చేపడుతు న్నట్లు తెలిపారు.ఎన్నో సంవత్సరాలుగా వర్షాలు వచ్చిన ప్రతిసారి ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇకపై అలాం టి పరిస్థితి పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.అదే విధంగా అంబేద్కర్ విగ్రహం నుంచి వడ్డేపల్లి చర్చి వరకు రోడ్డు విస్తరణ కోసం సుమారు రూ.18 కోట్ల నిధులు మంజూరు చేసిన ట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తయిందని, రెండు రోజుల్లో టెండర్ ఓపెన్ చేసి పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.రోడ్డు విస్తరణతో పాటు గోకుల్‌నగర్,చౌరస్తా వడ్డేపల్లి చౌరస్తాలను సుంద రీకరించి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేం దుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రోడ్డు విస్తరణ పూర్తయితే ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు భవిష్యత్తులో పెరుగు తున్న జనాభా, వాహనాల రాకపోకలకు అనుగుణంగా మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు.రోడ్డు విస్తరణ, డ్రైనేజీ పనుల విషయంలో దుకాణదారులు,ఇళ్ల యజమా నులు ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని సహకరిం చాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి పనుల సమయంలో కొంతమేర ఇబ్బందులు, నష్టం కలిగే అవకాశం ఉన్నప్పటికీ, భవిష్యత్ తరాలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ ను అందించేందుకు అందరూ సహకరించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలు, సాధ్యాసాధ్యాలను పరిశీలించి ముందుకు వెళ్తా మని చెప్పారు. అభివృద్ధి పనులను అడ్డుకునే విధంగా వ్యవహరించడం వల్ల చివరికి నష్టపోయేది ప్రజలేనని, అందువల్ల చిన్నచిన్న వ్యక్తిగత సమస్యలను పక్కనపెట్టి సమష్టి ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు.

బతుకమ్మ, విజయదశమి వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు
మాజీ మంత్రి ఎమ్మెల్యే కొండా సురేఖ



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

బతుకమ్మ నవరాత్రులు, విజయదశమి ఉత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా, వైభవంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని మాజీ మంత్రి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే కొండా సురేఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉత్సవాల ఏర్పాట్లపై ఉర్సు రంగలీల మైదానంలో పోలీస్ కమిషనర్ శ్వేత, కలెక్టర్ డాక్టర్ సత్య శారద,గ్రేటర్ కమిషనర్ టి.వెంకన్న, ఉత్సవ కమిటీ సభ్యులు సంజయ్ తదితరులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి తూర్పు నియోజక వర్గ ఎమ్మెల్యే కొండా సురేఖ మాట్లాడుతూ బతుకమ్మ నవరాత్రుల సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

తొమ్మిది రోజుల పాటు మొబైల్ టాయిలెట్లు అందుబాటులో ఉంచాలని, ప్రతిరోజూ కార్యక్రమాలు ముగిసిన వెంటనే వ్యర్థాలను తొలగించి ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ప్రధాన రహదారులను ముందుగానే పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు.

5-6 వేల మందికి ఏర్పాట్లు విజయదశమి సందర్భంగా రాంలీలా మైదానంలో నిర్వహించే రావణ వధ కార్యక్రమానికి సుమారు 5 వేల నుంచి 6 వేల మంది హాజరయ్యే అవకాశం ఉందని తెలిపారు. గత రెండేళ్ల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్యం, అగ్నిమాపక ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను కోరారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్వేతా మాట్లాడుతూ గతం లో నిర్వహించిన బతుకమ్మ ,దసరా ఉత్సవాల ఏర్పాట్లలో ట్రాఫిక్ డైవర్షన్ , ట్రాఫిక్ జామ్ నియాత్రణ ఏర్పాట్లలో పోలీసు యంత్రాంగం ఉత్సవ కమిటీ సహకరిస్తుందని అన్నారు.ఈ కార్యమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వైవి గణేష్, సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, గ్రంథాలయ చైర్మన్ మీసాల ప్రకాశ్, డియార్వో విజయలక్ష్మి, ఆర్డీవో సుమ సంబంధిత శాఖఅదికారులు, ఉత్సవ కమిటీ బాధ్యులు పాల్గొన్నారు

హైరిస్క్ గర్భిణీల పట్ల అప్రమత్తంగా ఉండాలి
జిల్లా వైద్యాధికారి డా. సుజాత



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

హైరిస్క్ గర్భిణీల విషయంలో ఏఎన్ఎంలు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. జి. సుజాత సూచించారు. జగిత్యాల పట్టణంలోని ఐఎంఏ హాల్ లో మంగళవారం ఏ ఆర్ ఎం ఎం ఏ ఎం బృందం ఆధ్వర్యంలో ఏఎన్ఎంలకు హైరిస్క్ మేనేజ్మెంట్ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా డా. సుజాత మాట్లాడుతూ... ప్రతి గర్భిణీని ముందుగానే గుర్తించి హైరిస్క్ కేసుల జాబితా తయారు చేయాలని సూచించారు.రక్తహీనత, బీపీ, షుగర్ వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు. ప్రమాదకర కేసులను సకాలంలో ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేయాలన్నారు. తల్లీ, బిడ్డల మరణాలను నివారించడమే మన ప్రధాన లక్ష్యం కావాలని డా. సుజాత సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓలు డా. ఎన్. శ్రీనివాస్, డా. ఎం. జైపాల్ రెడ్డి ఏ ఆర్ ఎం ఎం ఏ ఎం టీం సభ్యులు పాల్గొని శిక్షణ ఇచ్చారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఏఎన్ఎంలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలి..
జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

సైబర్ నేరాలపై అందే ప్రతి ఫిర్యాదుకు తక్షణమే స్పందించి, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సైబర్ నేరాల దర్యాప్తు, కేసుల పురోగతిపై పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న సైబర్ క్రైమ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నిందితుల గుర్తింపు, అరెస్టులు, బాధితులకు అందుతున్న సహాయ చర్యలపై ఎస్పీ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సైబర్ కేసులను సీఐలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ ఆధారాలు సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన నిందితులను గుర్తించేందుకు ఆయా రాష్ట్రాల పోలీస్ శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైతే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అక్టోబర్ 2026ను జాతీయ సైబర్ భద్రత అవగాహన మాసంగా పాటిస్తున్న సందర్భంగా, సైబర్ నేరాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రత్యేక పోస్టర్లను ఎస్పీ గారు ఆవిష్కరించారు. అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. అనుమానాస్పద కాల్, సందేశం, లింక్ లేదా ఆన్‌లైన్ ఆఫర్ వచ్చినప్పుడు తొందరపడి స్పందించకుండా ఆగి, ఆలోచించి, అధికారిక మార్గాల ద్వారా ధృవీకరించిన తర్వాతే చర్య తీసుకోవాలని అన్నారు.

సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయాలని, అలాగే ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సి.ఐ లు రామ్ నరసింహారెడ్డి, సుధాకర్, కరుణాకర్, సురేష్ బాబు, లక్ష్మీ నారాయణ , సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కృష్ణ మూర్తి, సైబర్ క్రైమ్ ఎస్.ఐలు కృష్ణ, దినేష్ మరియు సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా పరిస్థితిని పరిశీలించిన నోడల్ అధికారి



(ప్రత్యక్ష సాక్షి, కోరుట్ల)

కోరుట్ల 132 కేవీ సబ్ స్టేషన్ విద్యుత్ సరఫరా పరిస్థితిని పరిశీలించిన నోడల్ అధికారి కె. వెంకట రమణ132 కేవీ పోచంపాడ్ రింగ్ క్లోజ్‌తో విద్యుత్ సరఫరాకు మరింత బలోపేతం చేసి వినియోగ దారులకు,నిరంతర విద్యుత్ అందించేలా చర్యలు చేపడుతున్నట్లు టీజీ ఎన్‌పీడీసీఎల్ నోడల్ అధికారి, సీ ఈ ఐపీసీ డ ఆర్ఏసీ కె. వెంకట రమణ తెలిపారు. మంగళవారం కోరుట్ల పట్టణ 132 కేవీ సబ్‌స్టేషన్‌ను ఆయన సందర్శించి విద్యుత్ సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సబ్‌స్టేషన్‌లోని విద్యుత్ లోడ్లు, పరికరాల పనితీరు, సరఫరా స్థిరత్వం తదితర అంశాలను సమీక్షించారు. అనంతరం 132 కేవీ పోచంపాడ్ రింగ్‌ను విజయవంతంగా క్లోజ్ చేయడాన్ని పరిశీలించారు. 132 కేవీ రింగ్ క్లోజ్ కావడం తో కోరుట్ల పరిధిలో విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా మారడం, ప్రత్యామ్నాయ సరఫరా అందుబాటులోకి రానుందన్నారు. పెరుగు తున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్లు, విద్యుత్ మౌలిక వసతుల పనితీరు నిరంతరం పర్యవేక్షించాలని నోడల్ అధికారి అధికారుల కు సూచించారు. సాంకేతిక లోపాలు తలెత్తిన స్పందించి విద్యుత్ సరఫరా త్వరితగ తిన పునరుద్ధరించేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విద్యుత్ సరఫరా నాణ్యత మెరుగుపరచడంతో పాటు వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించేందుకు చేపడుతు న్న పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డీఈ మధుసూదన్, ఏడీఇ ఆడెపు భూమేశ్వర్, కోరుట్ల ఏ ఇ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు .

బడిబాటలో.. అల్పాహార బాట.. ప్రారంభించిన సర్పంచ్ బండి స్వామి

మల్హర్, ప్రత్యక్ష సాక్షి

మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఇటీవల పునఃప్రారం భమైన వెల్మలపల్లి ఎం.పి.పి.ఎస్. పాఠశాలలో విద్యార్థులకు అల్పా హారం పంపిణీని ప్రారంభించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవతో హెచ్‌కేఎం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్పంచ్ బండి స్వామి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కు మెరుగైన సౌకర్యాలు అందుతున్నందున తల్లిదండ్రులు పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని సర్పంచ్ కోరారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు పమ్మిడి నిరంజన్‌రావు, చల్లా మహేందర్, ఉపాధ్యాయులు సురేష్, గంగరాజు, సీఆర్‌పీ సమత, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఎవి భూతమా.. అద్భుతమా..

సీనియర్ జర్నలిస్టు ముద్దం నరసింహస్వామి గౌడ్



దొంతి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మల్లాపూర్

మల్లాపూర్ మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టు నరసింహ స్వామి గౌడ్ రచించిన కృత్రిమ మేధ ఆధునిక జర్నలిజం అనే పుస్తకాలను పాత్రికేయ సంఘాల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక జర్నలిజం ఏ విధంగా ఉండాలి, ఎలాంటి టెక్నికల్ అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి, మారుతున్న కాలంతో పాటు జర్నలిజం యొక్క తీరుతెన్నులు మారుతున్నాయని అందుకు అనుగుణంగా మారాల్సిన తప్పనిసరి పరిస్థితి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయ సంఘాల అధ్యక్షులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితుడికి మంత్రి శ్రీధర్ బాబు అండ

కుంటాల వెంకటయ్య వైద్య చికిత్సకు రూ.2 లక్షల ఎల్ఓసీ మంజూరు

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మండలంలోని ఖాన్సాయిపేట గ్రామానికి చెందిన కుంటాల వెంకటయ్య అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చులకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.2 లక్షల ఎల్ఓసీని మంజూరు చేయించారు. మంత్రికి అందిన విజ్ఞప్తి మేరకు వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించి, హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆస్పత్రి సహాయకుల ద్వారా ఎల్ఓసీని అందజేశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వెంకటయ్యకు వైద్య సహాయం అందేలా చొరవ తీసుకున్న మంత్రి శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఆర్థిక సహాయం తమకు ఎంతో ఉపయోగపడుతుందని వారు పేర్కొన్నారు.



15 కోట్ల ఓట్ల తొలగింపుపై నిరసన (ఎస్ఆర్ఐ)ను రద్దు చేయాలని సిపిఐ కాంగ్రెస్ నేతల ధర్నా..



యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలో మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ సిపిఐ వారు ధర్నా నిర్వహించి (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దాహనం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్)పేరుతో దేశవ్యాప్తంగా 15 కోట్ల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపిస్తూ (సిపిఐ) కాంగ్రెస్ పార్టీ నాయకులు .మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో పెద్ద ఎత్తున గుమిగూడి (సిపిఐ) కాంగ్రెస్ శ్రేణులు కేంద్ర ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ (బి ఎల్ ఓ)ల ద్వారా ఇంటి సర్వే పేరుతో పేదలు, దళితులు, మైనారిటీలు, వలస కూలీల ఓట్లను కావాలనే తొలగిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాలరాయడమే ఎస్ ఐ ఆర్ లక్ష్యం. ఈ అప్రజాస్వామిక ఎస్ ఐ ఆర్ విధానాన్ని వెంటనే ఎత్తివేయాలి" అని డిమాండ్ చేశారు. అనంతరం కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఓట్ల తొలగింపును ఆపకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ ధర్నాలో సిపిఐ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, షాహిద్ ,మాజీ ఎంపీపీ గంగాధర్ దెశయ్, మాజీ ఎంపిటిసి గొట్టం మనోహర్, సుధాకర్ , కొత్తపల్లి గ్రామ సర్పంచ్ పుష్పల గంగారం , కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి ఆధ్వర్యంలో ఘన సన్మానం

మల్హర్, ప్రత్యక్ష సాక్షి

మండల కేంద్రమైన తాడిచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా, మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సర్పంచ్ బండి స్వామి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. శాలువాలు, పూలమాలలతో సత్కరించారు.విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని బండి స్వామి అన్నారు. విద్యార్థులను అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సిహెచ్. తిరుపతి, సన్మాన గ్రహీతలు సిహెచ్. పూర్ణచందర్, రాధిక, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం పద్మతో పాటు ఉపాధ్యాయులు, సీఆర్పీ సమత తదితరులు పాల్గొన్నారు.



క్రీడలు ఆసక్తిని మరియు ఏకాగ్రతను పెంపొందిస్తాయి..



ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

క్రీడలు విద్యార్థులకు చాలా సహకరిస్తాయని ప్రధానంగా ఒత్తిడి నుండి ఉపశమనం కలిగించడానికి చాలా దోహదపడతాయనిఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అత్యధిక సంఖ్యలో విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులు వివిధ రకాల క్రీడలలో పాల్గొనడమే కాకుండా విజయమే లక్ష్యంగా ఆడాలని ఆయన తెలిపారు. ఎస్జీఎఫ్ జోనల్ ఛాంపియన్షిప్స్ లో వివిధ విభాగాల్లో ఎంపికై రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం హర్షించదగ్గ విషయమని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు జోగు లాంబ గద్వాల్ లో నిర్వ హించే వివిధ విభాగాల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులందరికీ శుభాకాంక్షలతో పాటు పుష్పగుచ్ఛాలను అందజేసి రాష్ట్రస్థాయి పోటీలలోనూ అద్భుతమైన క్రీడా ప్రతిభను చాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

3లో

సెంటు వాడుతున్నారా..?

డ్రైనేజ్ పనులు పూర్తి చేయకుంటే మున్సిపాలిటీ కార్యాలయం, ఎమ్మెల్యే ఇల్లు ముట్టడి

బిజెపి జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్



ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

మాపై ఇంత నిర్లక్ష్యమా.. ఆరేళ్లు అయినా మా గోస పట్టదా.. ఇంకెన్నాళ్లు సహిం చాలి.. అసలు వరంగల్ లో ప్రభుత్వ పాలన ఉందా అంటూ బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శివనగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల్లో ప్రభుత్వాల నిర్లక్ష్యం, అధికారుల జాప్యానికి నిరసనగా మంగళవారం శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో శివనగర్‌లో మంగళవారం వినూత్న నిరసన కార్యక్రమం నిర్వ హించారు. డ్రైనేజ్ గుంతలతో అధ్వాన్నంగా మారిన రోడ్డుపై అలుకు నీళ్లు జల్లుతూ, ప్రభుత్వాల మొద్దు నిద్రను నిరసిస్తూ బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ఆందోళనలో పాల్గొన్న గంట రవికుమార్ మాట్లాడుతూ ఎమ్మెల్యే లు మంత్రులకు మా గోస పట్టదా, శివనగర్ అంటే ఎందుకు ఇంత వివక్ష..మీకు ఓట్లు.. మాకు పాట్లా మేము ముంపులోనే ఉండాలా, వానోస్తే నీటిలో మునగాలా, ఖబడ్దార్ పాలకులరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

-గత ఎమ్మెల్యే ప్రస్తుత ఎమ్మెల్యే ఇద్దరు ఇద్దరే అంటూ ధ్వజమెత్తారు. వారికి ఓట్లు తప్ప మన గోస పట్టదని మండి పడ్డారు.

-నాలుగు నెలల క్రిందట మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి అధికారులతో కలిసి ఇదే రోడ్డుపై స్వయంగా సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారనీ, పది రోజుల్లోనే పనులన్నీ పూర్తి చేసి, ఈ రోడ్డును ప్రజల వాడకానికి ప్రారంభిస్తామని చెప్పి ఏళ్ళు గడుస్తున్నా పట్టించుకోక పోవడం సిగ్గుచేటన్నారు. అయినా వారి పార్టీలో వారి పదవులకే దిక్కు లేదని ఇక మన సమస్యలన్ని ఎక్కడ పట్టించుకుంటారని ఎద్దేవా చేశారు. మాట తప్పడం కొండా దంపతులకు తెలియదని గొప్పలు చెప్పు వారు పదవులు మీవి. కష్టాలు మావా? శివనగర్ డ్రైనేజ్ పనులపై ఎమ్మెల్యే సమాధానం చెప్పాలి అని రవి కుమార్ డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం హామీలకే పరిమితమయ్యాయని, క్షేత్రస్థాయిలో అభివృద్ధి శూన్యమని మండిపడ్డారు. ఈ నిరసన కార్యక్రమంలో శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ, గుంతల రోడ్ల కారణంగా ప్రజల ప్రాణాలకు విలువే లేకుండా పోయిందని, ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు వైట్ల గణేష్, సూర శ్రీనివాస్, మరియు బిజెపి జిల్లా నాయకులు ఆడెపు వెంకటేష్, బైరి శ్యాంసుందర్, మార్తా ఉషారాణి, తాళ్లపల్లి శ్రీనివాస్, బండి సుజాత, శెట్టి ప్రవంతి, పిట్టల వెంకన్న, జన్ను ప్రభాకర్, నవీన్, దేవక్క, డివిజన్ కన్వీనర్లు సతీష్, బొడకుంట్ల శివశంకర్, తోట సాగరిక, శెట్టి రమేష్, సూరజ్, బిజెపి జిల్లా పదాధికారులు బన్న ప్రభాకర్, గడల కుమార్, బైరి నాగరాజు, అంకాల జనార్ధన్, వివిధ జిల్లా మోర్చా అధ్యక్షులు మాదాసు రాజు, కూచన క్రాంతి కుమార్, కందుకూరి శ్రీనివాస్, జెట్లింగ్ శివప్రసాద్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోతంగల్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ లబ్ధిదారుల్లో ఆనందం..

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని పోతంగల్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ కల్లూరి సంధ్య, ఎంపీటీసీ, రెవెన్యూ పౌరసరఫరాల శాఖ అధికారుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పాత రేషన్ కార్డుల స్థానంలో క్యూఆర్ కోడ్ తో కూడిన నూతన స్మార్ట్ కార్డులను ప్రభుత్వం జారీ చేస్తోంది. ఈ కార్డుతో రేషన్ తో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైద్య సేవలు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలకు ఈ ఒక్క కార్డు ఆధారంగా లబ్ధి పొందవచ్చు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ కార్డులు అందజేస్తాం అని తెలిపారు.కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కల్లూరి సంధ్య బజరంగ్, ఉప సర్పంచ్ నబి, పోతంగల్ జిపి సెక్రెటరీ ప్రతాప్, డీటీఎం ఆర్వో ధనరాజ్, గంధం దత్తు, గణేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి, రేషన్ డీలర్లు, వార్డు మెంబర్లు, ఆశా కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మంథని ప్రభుత్వ జూనియర్ (బాలుర) కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్..



టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్ష సాక్షి మంథని రూరల్

పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ (బాలుర) కళాశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని మంగళవారం మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మరియు పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ పాలకవర్గ సభ్యులను కళాశాల యాజమాన్యం ముఖ్య అతిథులుగా ఆహ్వానించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష, కళాశాల ఉపాధ్యాయ బృందం మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ శాలువాతో ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, మాట్లాడుతూ, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విద్యారంగానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకం ద్వారా పౌష్టికాహారం పొందుతూ, భోజనానికి సంబంధించిన ఇబ్బందులు లేకుండా తమ చదువుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని హరే రామ హరే కృష్ణ ట్రస్ట్ వారి సహకారంతో ప్రభుత్వ పాటశాల అమలు చేస్తున్న ఉదయం అల్పాహార పథకం నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమము ద్వారా విద్యార్థుల హాజరు శాతం కూడా పెరిగిందని చైర్మన్ తెలిపారు. విద్యార్థులకు విద్యతో పాటు అవసరమైన పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, విద్యాభివృద్ధికి మరింత తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు. విద్యార్థుల సంక్షేమం కోసం ఇటువంటి కార్యక్రమాలను కొనసాగించేందుకు మున్సిపల్ పాలకవర్గం ఎల్లప్పుడూ సహకరిస్తుందని చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పాలకవర్గ సభ్యులు స్థానిక మూడో వార్డు.మాచిడి రాజు గౌడ్, పెంటరి రాజు, ఎల్లెంకి వంశీధర్, నాయకులు జంబోజు సమ్మయ్య, ప్రభుత్వ జూనియర్ (బాలుర) కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ది బెస్ట్ ఏ.ఐ ఎడిటర్ అండ్ వీడియోగ్రఫీ అవార్డు అందుకున్న మంథని వాసి..

టి.సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరల్

ఫొటోగ్రఫీ రంగంలో ఫోటోగ్రఫీ తో పాటు ఏఐ ఎడిటర్ గా సేవలందిస్తున్న పెద్దపల్లి జిల్లా మంథని మండలం అడవిసోమనపల్లి కి చెందిన కోటారి శ్రీనివాస్ కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. హైదరాబాద్ శంషాబాద్ లోని ఎస్ఎస్, కన్వెన్షన్ హాల్లో ఈ నెల 2,3,4 తేదీల్లో నిర్వహించిన ఫొటో ట్రేడ్ షో సందర్భంగా జరిగిన జాతీయ స్థాయి భారత్ కళా పురస్కార్ 2026 వెడ్డింగ్ ఫొటోగ్రఫీ ఉ ఎ.ఐ ఎడిటర్ పోటీల్లో ఆయన ఉత్తమ ఏ.ఐ ఎడిటర్ ఉ వెడ్డింగ్ ఫొటోగ్రఫీ అవార్డు ట్రేడ్ షో లో నిర్వాహకుల చేతిలో మీదుగా అందుకున్నారు.

భారత్ కళా పురస్కార్ 2026తో మరో గౌరవం.ప్రతిభను గుర్తించి రెండు ప్రతిష్టాత్మక పురస్కారా లకు ఎంపిక చేశారు. నిర్వాహకులు, ఫొటోగ్రాఫి పరిశ్రమకు చెందిన ప్రముఖులు మరియు సినీ నటుల చేతుల మీదుగా ఆయన అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా కోటారి శ్రీనివాస్, మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉత్తమ వెడ్డింగ్ వీడియోగ్రఫీ అండ్ ఏఐ ఎడిటర్ అవార్డు భారత్ కళా పురస్కార్ 2026 అందుకోవడం తనకు ఎంతో ప్రత్యేకమైన విషయమన్నారు.



తన ప్రతిభను గుర్తించి పురస్కారాలతో సత్కరించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపాడు. తన ఫొటోగ్రాఫి ప్రయాణంలో ప్రోత్సాహం, సహకారం అంది స్తున్న ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిగ్మా ఫొటోగ్రాఫీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ ఎంసి.శేఖర్, ట్రేడ్ షో నిర్వాహకులు ఎడిట్ పాయింట్ రమేష్, ఫొటోటెక్ అధినేత అభిమన్యురెడ్డి, తెలంగాణ మాజీ ఫోటోగ్రఫీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సినీ నటులు తదితరులతో పాటు దేశవ్యాప్తంగా వేలాది మంది ఫొటోగ్రాఫర్లు.పాల్గొన్నారు.

వేసవికాలం..సమతుల ఆహారమే మేలు



వేసవి కాలం.. రోజురోజుకూ ఎండలు ముదురుతాయి.. రానురాను రోజుల్లో తీవ్రమైన ఎండలు, వడగాల్పులు సైతం పెరుగుతాయి. అందువల్ల ఈ కాలంలో మనం తీసుకునే ఆహారం అత్యంత కీలకం. అధిక ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు శరీరం డీహైడ్రేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. చెమట అధికరగా ఉత్పన్నమవుతుంది. శరీరంలోని లవణాలు తగ్గిపోతాయి. ఫలితంగా వడదెబ్బ భారినపడే అవకాశం ఉంది. వేసవి తాపాన్ని తట్టుకోలేక చాలామంది చల్లని పదార్థాలు తీసుకుంటూ ఉంటారు. ఇది ఇంకో చేటు కల్గిస్తుంది. వేసవిలో చర్మ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంది. ఇవన్నీ ఎదుర్కొనాలంటే మన రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా ఉండాలి. అందుకు ప్రతిఒక్కరూ సమతుల ఆహారం తీసుకోవాలి. వేసవికాలం అంటేనే చాలామందికి భయం వేస్తుంది. వేడిగాలులు, ఉక్కపోత, అధిక చెమటతో ఉక్కిరి బిక్కిరి అవుతుంటాం. కాలాన్ని మార్చటం మన చేతుల్లో లేదు. మన జీవన శైలిలో భాగంగా మన నడక, నడత, ఆహారం, వ్యాయామం, నిద్ర అన్నింటినీ కాలానుగుణంగా మార్చుకోవాలి. రక్షిత మంచినీరు, మంచి పౌష్టికాహారం తీసుకోవటం వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. మనం తినే ఆహారమే మన ఆరోగ్యాన్ని కాపాడుతుందనటంలో ఎలాంటి సందేహం లేదు. మన శరీరం కాలానుగుణంగా వాతావరణానికి అలవాటు పడేలా ఉండాలి. ఈ క్రింది వాటిని పాటిస్తే ఆరోగ్య సంరక్షణ పదిలం. రక్షిత మంచినీరు : మన శరీరంలో 70 శాతం నీరు ఉంటుంది. ఇది అధిక ఉష్ణోగ్రతను తగ్గించటంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఈ నిల్వలను కాపాడుకుంటే మన ఆరోగ్యానికి తిరుగుండదు. ఈకాలంలో తరచూ నీటిని ఎక్కువగా తాగుతుండాలి. అప్పుడు శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకూడదు. నిర్లక్ష్యం చేస్తే వడదెబ్బకు గురౌతారు. ఒక్కోసారి కోమాలోకి సైతం వెళ్లే ప్రమాదం ఉంటుంది. మరీ నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం కూడా సంభవించవచ్చు. తాజాపండ్లు : నీరు, పోషకాలశాతం ఎక్కువ ఉన్న ఆహారం తీసుకోవాలి. తాజాపండ్లు, కూరగాయలు ఆహారంలో ఉండేలా చూసుకోవాలి. పుచ్చకాయ, కర్బూజ, బొప్పాయి, జామ, అరటిపండు, వాటర్ యాపిల్, ద్రాక్ష మొదలైనవి ఎక్కువగా తీసుకోవాలి. నిమ్మ, నారింజ, బత్తాయి, కమలా పండ్ల రసాలు శ్రేయస్కరం. ప్రకృతిపరంగా లభించే పండ్లు, పండ్ల రసాలు అన్ని విధాలుగా మంచిది. రాగులు, జొన్నలు మొదలైన చిరు ధాన్యాలు తీసుకోవటం కూడా మంచిదే. ఇవి శక్తిని ఇస్తాయి. ఎండల్లో నిస్సత్తువ ఉండదు.

ద్రవపదార్థాలు : వేసవిలో పెరుగు తీసుకోవటం వల్ల శరీరం చల్లబడుతుంది. జీర్ణ వ్యవస్థ పనితీరు కూడా మెరుగుపడుతుంది. పుదీనాతో కలిపి తీసుకుంటే ఎక్కువ లాభాలుంటాయి. ఉల్లిపాయలు కూడా శరీరాన్ని చల్లబరుస్తాయి. ఉల్లిని నిత్యం ఆహారంలో భాగంగా తీసుకుంటే వడదెబ్బ తగలదు. మజ్జిగ శరీరంలోని జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇందులో ప్రోబయోటిక్స్ అధికంగా ఉంటాయి. కొబ్బరినీళ్లు ఈకాలంలో తరచూ తీసుకోవాలి. వీటిలో ఉండే ఖనిజ లవణాలు ఎక్కువ శక్తిని ఇస్తాయి. వడగాల్పులు, వేడిగాలుల నుంచి శరీరాన్ని రక్షిస్తాయి.

పటిష్టమైన రోగ నిరోధక వ్యవస్థ : వేసవిలో బలమైన రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసుకోవాలి. ఖనిజలవణాలు అధికంగా ఉండేలా చూసుకోవాలి. ఆహారంలో పాలు, గుడ్లు, టమోటా, నారింజ, పసుపు రంగు కూరగాయలు, చిలకడదుంప, చేపలు మొదలైనవి తీసుకోవాలి. ఇవేకాకుండా బ్లాక్ బెర్రీ, బ్లూ బెర్రీస్‌లు తినటం చాలామంచిది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇంకాను ఆహారంలో సొరకాయ, దోసకాయ, బీరకాయ, పొట్లకాయ మొదలైన కూరగాయలు వినియోగించటం ఎంతో మంచిది. ఈ విధమైన ఆహారాన్ని ఎక్కువగా సలాడ్ రూపంలో తీసుకోవటం మంచిది.

విటమిన్ ఎ : ఇది కంటి చూపును, రోగ నిరోధక వ్యవస్థను పటిష్టపరుస్తుంది. కాప్సికం, పాలు, గుడ్లు, టమాటా, ముదురు ఆకుపచ్చ కూరగాయలు, నారింజ, పసుపు కూరగాయలు, క్యారెట్, చిలగడదుంప వంటివి సమృద్ధిగా తీసుకోవాలి.

విటమిన్ సి : ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. ఇన్ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ఫ్రీ రాడికల్స్‌ను న్యూట్రల్ చేయడానికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని రక్షిస్తుంది. ఉసిరి, మామిడి, నారింజ, కివి, నిమ్మకాలు, గ్రేప్‌ఫ్రూట్, టమోటాలు, ద్రాక్ష, బంగాళదుంపలు, స్ట్రాబెర్రీలు, బ్రోకలీ, బొప్పాయిలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది.

విటమిన్ ఇ : పొద్దుతిరుగుడు విత్తనాలు, బాదం, వేరుశెనగ, పీనట్ బటర్, గుమ్మడికాయ గింజలు, క్యాప్సికం, బీట్‌రూట్, ఆకుకూరల్లో ఇది ఎక్కువగా లభిస్తుంది. ఇది శరీరంలో శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. టాక్సిన్స్, వ్యర్థాలను క్లియర్ చేస్తుంది. ఫ్రీ రాడికల్స్‌తో సమర్థవంతంగా పోరాడుతుంది. శరీరంలో రోగ నిరోధక వ్యవస్థను మెరుగుపరుస్తుంది.

విటమిన్ డి : వేసవిలో కండరాల నొప్పులు, జీర్ణ సమస్యలను నివారించటానికి శరీరంలో తగినంత విటమిన్ డి అవసరం. ఉదయం పూట కొద్దిసేపు సూర్యరశ్మిలో ఉండటంతోపాటు పెరుగు, పాలు, ఓట్స్, పుట్టగొడుగులు, గుడ్డు పచ్చసొన వంటివి తీసుకోవాలి.

ఎలక్ట్రోలైట్లు : వేసవిలో చెమట ద్వారా అధిక మొత్తంలో పొటాషియం బయటకు వెళ్తుంది. ఎలక్ట్రోలైట్లు ఫ్లూయిడ్ సమతుల్యతను నియంత్రించటంలో కీలకపాత్ర పోషిస్తాయి. ఆరోగ్యకరమైన కరడరాలు, నరాల పనితీరును మెరుగుపరుస్తుంది. అరటిపండ్లు, బీన్స్, పప్పులు, మామిడి, ద్రాక్ష, నేరేడు పండు, ఆకుకూరలు తీసుకోవాలి.

మెగ్నీషియం : చెమటలతో శరీర ఎలక్ట్రోలైట్ అసమతుల్యతకు దారితీస్తుంది. డార్క్ చాక్లెట్, నట్స్, సోయా, విత్తనాలు, తృణధాన్యాలు, అరటిపండు, ముదురు ఆకుకూరలు తినాలి.

ఆహారానికి తోడు ఈ క్రింది జాగ్రత్తలు కూడా పాటించాలి: ఎండల్లో అవసరమైతే తప్ప తిరగకుండా ఉండటం మేలు. తలపై రక్షణకు గొడుగు లేదా టోపీ పెట్టుకోవాలి. చేనేత కాటన్ దుస్తులు ధరించటం మేలు రక్షిత మంచినీటినే తాగాలి. సరిపడా నిద్ర పోవాలి. ప్రతిరోజూ వ్యాయామం చేయాలి.

ఇవి చేయొద్దు: శీతల పానీయాలను తీసుకోవద్దు. స్ట్రీట్‌ఫుడ్ తినొద్దు. నూనె వేపుళ్లులా ఉండే ఆహారం తగ్గించటం మేలు. కాఫీలు, టీలు తగ్గించేయాలి. సాల్టెడ్‌ఫుడ్స్, నిల్వ ఆహారం తినొద్దు. మసాలాలు ఎక్కువ ఉండే ఆహారం వద్దు. మాంసాహారం తగ్గించటం ఉత్తమం.

నీటిని వృధా చేయకండి



హాయ్ ఫ్రెండ్స్, నా పేరు జాహ్నవి శ్రీ. నీటి ఆవశ్యకత గురించి నీరే మాట్లాడితే ఎలా ఉంటుందో ఓ చిన్న ప్రయత్నం చేశాను. చూడండి. నా ప్రియమైన మానవులకు నమస్కారం..నేనే నీరు.. అనేక చెరువులు, నదులు, సముద్రం మొదలైనవి నా వల్ల నిండిపోతాయి. ప్రతిసారీ నేను జీవులకు ప్రాణధార కావాలని ఆశిస్తుంటాను. కానీ ఇప్పుడు, మానవులు నన్ను నిరాశాజనకంగా, మురికిగా, దు:ఖంగా మారుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో నాకు తెలియడం లేదు? నాకు అర్థం కాని విషయమేమంటే.. నేను మీకు ప్రాణం ఇస్తున్నప్పుడు, మీరు నన్ను గౌరవించాలి, కృతజ్ఞతతో గౌరవంగా మెలగాలి. ఇంకా మీరందరూ నన్ను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలి. ఎందుకంటే మీరందరూ నాపై ఆధారపడి ఉన్నారు. కానీ దానికి బదులు, మీరందరూ నాలో అనేక రసాయనాలు, ప్లాస్టిక్ వస్తువులను కలిపేస్తున్నారు. నేను మీ కోసం బయలు దేరుతుంటే, మీరు నన్ను నాశనం చేస్తున్నారు. నాకు ఎటువంటి విలువను ఇవ్వడం లేదు. నేను మీతో లేకుంటే ఏమి జరుగుతుందో ఒకసారి ఆలోచించండి? మొత్తం ప్రపంచంలోని మానవులు సమస్యలను ఎదుర్కోవాలి. కాబట్టి, నా ప్రియమైన మానవులారా, నీటిని వృధా చేయకండి, ఇప్పటికైనా మేల్కొనండి.. అలాకాక పాత పద్ధతినే ఇంకా కొనసాగిస్తే.. ఈ ప్రపంచం నీరు లేక నాశనమైపోతుంది. ఇకనైనా జాగ్రత్తపడండి. నీటిని వృధా చేయకండి.

పోషకాల ఖజానా.. పుదీనా



వంటకాలకు సువాసనలు అద్దే పుదీనాను ఇష్టపడని వారు ఉండరు. శరీరానికి చల్లదనంఅందించే ఆకుగానే దీన్ని భావిస్తారు. అయితే, పుదీనాతో మరెన్నో ప్రయోజనాలు ఉన్నాయి. జుట్టు, చర్మ సంరక్షణలో పుదీనా కీలకంగా వ్యవహరిస్తుందని నిపుణుల మాట. ఇందులో ఉండే కెరోటిన్ జుట్టు రాలడాన్ని అరికడుతుంది. పుదీనాను ఆయుర్వేద వైద్యంలో విరివిగా ఉపయోగిస్తారు. బహుముఖ ప్రయోజనాలు కలిగించే పుదీనాలో యాంటి బ్యాక్టీరియల్, యాంటి ఇన్‌ఫ్లమేటరీ గుణాలు అధికం. ఐరన్ లోపాన్ని కూడా పుదీనా నియంత్రిస్తుంది. వంటలు, పచ్చళ్లు, నిమ్మరసం, మజ్జిగలో పుదీనా ఆకులు వాడటం వల్ల%౦% జీర్ణక్రియ సాఫీగా సాగుతుంది. అజీర్తి సమస్య దూరమవుతుంది. ఇందులోని యాంటి ఆక్సిడెంట్లు ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇతర మూలికల కన్నా ఈ విషయంలో పుదీనా విశేషంగా పనిచేస్తుంది. పుదీనాలో ఉండే మెంథాల్ కడుపు ఉబ్బరాన్ని తగ్గిస్తుంది. నోటి దుర్వాసనను తగ్గిస్తుంది. అంతేకాదు, పుదీనా వాడకం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

వేసవి వేళ ఎన్నో పానీయాలు



ఎండాకాలం క్రమంగా పెరుగుతోంది. విపరీతమైన చెమట కారణంగా డీహైడ్రేషన్ సమస్య ఎక్కువగా ఉంటోంది. అలసట కూడా వస్తుంది. రోగ నిరోధక వ్యవస్థ మాదిరిగానే పొట్టలో కూడా అనేక మార్పులు చోటుచేసుకుంటాయి. ఫలితంగా జీర్ణక్రియ సమస్యలు ఎక్కువవుతుంటాయి. ప్రధానంగా అతిసారం, ఎసిడిటీ, కడుపు ఉబ్బరం, గ్యాస్, మలబద్ధకం వంటి జీర్ణక్రియ సమస్యలు పెరుగుతుంటాయి. ఈ సమస్యలకు ముగింపు పలకాలన్నా, కడుపును శాంతపర్చటానికి పొట్టను చల్లబర్చే ఆహారం తినటం చాలా ముఖ్యం. కడుపును చల్లగా ఉంచే పానీయాలు సేవించటం మరింత ఉత్తమం కూడాను. శరీరానికి ఎండల నుంచి ఉపశమనం కోసం ఈకాలంలో లభించే పండ్లు, పండ్ల రసాలు తీసుకుంటే ఎంతోకొంత ఉపశమనం పొందొచ్చు. సీజనల్‌లో దొరికే పండ్లను తీసుకోవటం ద్వారా శరీరానికి మరింత శక్తి ఒనగూరుతుంది. పండ్లుగా తినటమే కాకుండా రసాలు (జ్యూసులు)గా కూడా వీటిని తీసుకుంటే చక్కటి ఆరోగ్యం సొంతమవుతుంది. బొప్పాయి, జామ, ఆపిల్, ద్రాక్ష, మామిడి, పుచ్చకాయ వంటివి మార్కెట్లో ప్రస్తుతం విరివిగా దొరుకుతున్నాయి. పండ్లలో బెటాకెరోటీన్, యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్-సి, పొటాషియం, విటమిన్-బి కలిగివుండటం వల్ల శరీరానికి కావాల్సిన వ్యాధి నిరోధక శక్తి సమకూరుతుంది. మంచి ఆరోగ్యానికి కూడా ఇవి దోహదపడతాయి. పుల్లని నిమ్మ, నారింజ పండ్లలో విటమిన్-సి అధికంగా ఉంటుంది. పండ్లుగానూ, జ్యూస్‌లుగానూ కూడా వీటిని తీసుకోవచ్చు. జ్యూస్ కన్నా పండ్లను నేరుగా తీసుకోవటం మంచిది. పండ్లలో ఎక్కువశాతం విటమిన్లు, మినరల్స్, ఫైబర్లు, ఫ్లావానోయిడ్స్ ఉంటాయి. జ్యూస్ చేసేటప్పుడు తొక్కను తీసేస్తుంటాం. అలాంటప్పుడు వాటిలో ఉండే ఫైబర్, మినరల్స్, విటమిన్స్ తగ్గిపోతాయి. పండ్లను తీసుకోవటం ద్వారా శరీరంలో షుగర్ శాతం పెరుగకుండా ఉంటుంది. పీచు శాతం ఎక్కువగా ఉండటంతో జీర్ణక్రియ నెమ్మదిగా జరిగి గ్యాస్ట్రిక్ తగ్గిస్తుంది. పండ్ల రసాల్లో పీచుపదార్థం లేకపోవటంతో త్వరగా జీర్ణం అయ్యి, రక్తంలోని షుగర్ లెవల్స్ పెరుగుతాయి. పండ్ల రసం కన్నా పండ్ల వల్ల వచ్చే కేలరీలు తక్కువగా ఉంటాయి. జ్యూస్‌లో వాడే చక్కెర వల్ల కేలరీలు పెరిగి, అధిక బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. పిల్లలకు జ్యూస్‌లను అలవాటు చేయటం వల్ల ఊబకాయం వచ్చే అవకాశం ఉంటుంది. పండ్లలో యాంటీ ఆక్సిడెంట్స్, ఫాయిటో స్టేరోల్స్, ఫ్లావనోయిడ్స్ వంటివి శరీర ఆరోగ్యానికి కూడా దోహదపడతాయి. అదే జ్యూస్ అయితే ఈ ఫాయిటోకెమికల్స్ పండ్ల తొక్కలోనే ఉండిపోతాయి.

కొన్ని పానీయాల గురించి తెలుసుకుందాం: మజ్జిగ : వేసవి పానీయాల్లో మొదటిగా చెప్పుకునేది మజ్జిగ గురించే. శరీరాన్ని ఎండల నుంచి కాపాడి వడదెబ్బ నుంచి రక్షిస్తుంది. ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ప్రోబయాటిక్స్ ఎక్కువగా ఉండి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. క్యాల్షియం,ప్రొటీన్, బి 12 వంటి విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. ప్రతిరోజూ కనీసం ఒక్క గ్లాసైనా తాగాల్సిందే. కొబ్బరి బోండాం : నమ్మర్‌లో మరో హెల్దీ డ్రింక్‌గా కొబ్బరిబోండాంను చెబుతుంటారు. వేసవి తాపాన్ని తట్టుకోవటానికి రోజుకు ఒక గ్లాస్ కొబ్బరినీటిని తీసుకుంటే మంచిది. దీనివల్ల అందులోని ఎలక్ట్రోలైట్స్ మన శరీరానికి అందుతాయి. మూత్ర విసర్జన సమయంలో వచ్చే మంట వంటి సమస్యలు పోతాయి. శరీరాన్ని చల్లబరుస్తాయి. ఈ కాలంలో తరచూ కొబ్బరినీటిని తాగటం ఎంతో మంచిది. ఒక గ్లాసు కొబ్బరి నీటిలో 9 శాతం ఫైబర్ ఉంటుంది. జీర్ణ వ్యవస్థ మెరుగుపడుతుంది. ఎసిడిటీ వేధిస్తుంటే గ్లాసు కొబ్బరినీళ్లు తాగితే ఉపశమనం లభిస్తుంది.

చెరకు రసం : చెరకును ముక్కలుగా కట్ చేసి నమలొచ్చు. మిషన్ ద్వారా చెరకు రసం కూడా తీసి తాగొచ్చు. దీనిని తీసుకోవటం వల్ల తక్షణ శక్తి లభిస్తుంది. వేడికారణంగా అలసిన శరీరానికి దీనివల్ల ఉపశమనం లభిస్తుంది. చెరకు రసాన్ని కూడా బెస్ట్ సమ్మర్ డ్రింక్‌గా చెబుతారు. అలసట, నిస్సత్తువ మాయమవుతాయి. శరీరాన్ని రీ హైడ్రేట్ చేస్తుంది. ఇందులో సమృద్ధిగా ఉన్న ఫైబర్ జీర్ణక్రియకు మేలు చేస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలు పోతాయి.

పుచ్చకాయ : వేసవిలో శరీరానికి ఉపశమనం కల్పించేవాటిలో పుచ్చకాయలు కూడా కీలకపాత్ర పోషిస్తాయి. ఇందులో నీటిశాతం చాలా ఎక్కువగా ఉంటుంది. దీనిని తినటం వల్ల డీహైడ్రేషన్ సమస్య తగ్గుతుంది. కాయను ముక్కలుగా చేసి తినొచ్చు. లేదా డ్రింక్‌గా తయారుచేసుకుని తాగొచ్చు. వేసవిలో దీనిని బెస్ట్ సమ్మర్ డ్రింక్‌గా పిలుస్తుంటారు.

పచ్చి మామిడి రసం : పచ్చిమామిడిని కూడా ముక్కలుగా కోసి తినొచ్చు. లేదా మిక్సీలో వేసి రసంలా చేసి తాగొచ్చు. ఇది కూడా వేసవి తాపాన్ని తగ్గించేసి శరీరానికి శక్తినిస్తుంది. దీనివల్ల హైడ్రేట్‌గా కూడా ఉండొచ్చు. టిఫిన్ లేదా భోజనం ఒకవేళ ఆలస్యమైనా రోజంతా అలసట రాకుండా ఉంటుంది. ప్రస్తుతం తోతాపురి, చిన్నరసాలు, బంగినపల్లి మామిడి కాయలు మార్కెట్లోకి వస్తున్నాయి.

కోల్డ్ కాఫీ, టీ: చాలామంది ప్రతిరోజూ కాఫీ తాగుతుంటారు. ప్రతిసారీ హాట్ కాఫీ తాగేబదులుగా ఈ సీజన్‌కు తగ్గట్టుగా కోల్డ్ కాఫీ తాగటం కూడా మంచిదే. మనసు ప్రశాంతంగా హాయిగా ఉంటుంది. టీ కూడా అంతే. చల్లగా కూడా తీసుకోవచ్చు. పాలు లేకుండా డికాషన్‌లో నిమ్మరసం వేసి దానిని చల్లబరిచి తీసుకోవచ్చు. తద్వారా అలసట కూడా తగ్గుతుంది.

లస్సీ : పెరుగుతో చేసిన లస్సీ కూడా మంచి రీఫ్రెషింగ్ డ్రింక్‌గా చెబుతారు. దీనిని తీసుకోవటం వల్ల శరీరం చల్లబడుతుంది. ఎంత వేడిగా ఉన్నా కాస్తా లస్సీ తాగితే చాలా రిలాక్స్‌గా ఉంటుంది. పడుకునే ముందు పటిక బెల్లం వేసిన పాలు తాగితే చాలా మంచిది. ఇది శరీరాన్ని చల్లబరుస్తుంది. మంచి నిద్రకు సహాయపడుతుంది.

నిమ్మనీరు : ఎండాకాలంలో తప్పకుండా తాగాల్సిన నీరు నిమ్మరసం. ఈ రసాన్ని నీటిలో పిండి కొద్దిగా ఉప్పు, కొద్దిగా పంచదార వేసి షర్బత్‌లా తీసుకోవచ్చు.

చక్కటి ఉపశమనం శరీరానికి వస్తుంది. మనం తీసుకునే ఆహారం జీర్ణం కావటానికి నిమ్మరసంలోని యాసిడ్స్ తోడ్పడతాయి.ఎసిడిటీ, కడుపుబ్బరం వంటి జీర్ణ సమస్యలు రావు. ఒంట్లో నీటిశాతం పడిపోకుండా రోజూ ఉదయాన్నే నిమ్మరసం తాగటం అలవాటు చేసుకోవాలి. సబ్జాగింజలు నానబెట్టిన నీటిలో నిమ్మరసం పిండి తీసుకుంటే ఇంకా మంచిది. ఈ డ్రింక్ శరీరంలో ఎలక్ట్రోలైట్లను సమతుల్యం చేస్తుంది.

సెంటు వాడుతున్నారా?

కొంతమందికి ఇంటి నుంచి బయటికి వెళ్తుంటే ఒంటికి సెంటు కొట్టుకోవడం అలవాటు. చెమట వాసన రాకుండా, శరీరం సువాసనలు వెదజల్లాలని 'బాడీ స్ప్రే' చేసుకుంటారు. ఇంకొంతమంది శరీరమే కాదు గది కూడా కమ్మటి వాసనలతో నిండిపోవాలని రూమ్ స్ప్రేలు కూడా వాడుతుంటారు. అయితే ఈ సువాసనలు మనసుకు హాయినిస్తాయి. కానీ, ఆరోగ్యానికి చేటు తెస్తాయి. అనేక రకాల పర్‌ఫ్యూమ్స్, రూమ్ ఫ్రెషనర్ల తయారీలో ప్రమాదకర రసాయనాలను వాడుతున్నారు. విభిన్నమైన సువాసనల కోసం, అవి ఎక్కువ సమయంపాటు తాజాగా ఉండటం కోసం.. వాటిల్లో బెంజీన్, స్టెయిరిన్, ఫార్మాల్డిహైడ్, థాలేట్స్, వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్ లాంటివి విరివిగా కలిపేస్తున్నారు. ఈ రసాయన సమ్మేళనాలు శ్వాసకోశ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతాయి. కొన్ని చర్మానికి హాని చేస్తే.. మరికొన్ని క్యాన్సర్‌కు దారితీస్తాయి.

బెంజీన్ : బాడీ స్ప్రే సువాసనలు ఎక్కువ సమయంపాటు శరీరంపై ఉండేందుకు 'బెంజీన్' అనే రసాయనాన్ని వాడతారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇప్పటికే బెంజీన్‌ను 'కార్సినోజెన్'గా ప్రకటించింది. అంటే.. దీనిని దీర్ఘకాలంపాటు వాడితే క్యాన్సర్‌కు గురయ్యే ప్రమాదం ఉంది.

స్టైరిన్ : ఇది ఓ క్యాన్సర్ కారకం. శ్వాసకోశ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. చికాకును కూడా కలిగిస్తుంది.

థాలేట్స్ : సువాసనలు ఎక్కువసేపు ఉండేందుకు ఎయిర్ ఫ్రెషనర్లలో వీటిని వాడుతుంటారు. ఇవి మహిళల్లో హార్మోన్ల అసమతుల్యతను ప్రేరేపిస్తాయి. ఫలితంగా సంతాన సమస్యలు పెరుగుతాయి. పిండాల ఎదుగుదలపైనా ప్రభావం చూపుతాయి.

ఎసిటాల్డిహైడ్ : ఇది నాడీవ్యవస్థ, శ్వాసకోశ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. దీర్ఘకాలంలో క్యాన్సర్‌కు దారితీస్తుంది.

వోలటైల్ ఆర్గానిక్ కాంపౌండ్స్ : వీటిని ఎక్కువగా రూమ్ ఫ్రెషనర్ల తయారీలో వాడతారు. ఇవి శ్వాసకోశ సమస్యలతోపాటు కళ్లు, ముక్కు, గొంతు భాగాల్లో చికాకు కలిగిస్తాయి.

జవహర్‌నగర్‌లో నకిలీ విలేకర్ల ఆగడాలు

బయటి ప్రాంతాల నుంచి వచ్చిన కొందరు రిపోర్టర్ల తీరుపై ఆరోపణలు

(ప్రత్యక్షసాక్షి ప్రతినిధి, జవహర్‌నగర్)

జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదు.. జవహర్‌నగర్ పరిధిలో బయట ప్రాంతాల నుంచి వచ్చిన కొందరు రిపోర్టర్లు స్థానిక రిపోర్టర్ల విషయంలో అనుచితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ స్థానిక రిపోర్టర్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. స్థానికంగా పనిచేస్తున్న రిపోర్టర్ల విధులకు ఆటంకం కలిగించే విధంగా కొందరు వ్యవహరిస్తున్నారని, దీనివల్ల తమకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు స్థానిక రిపోర్టర్లు కలిసి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం అందచేయడం జరిగింది. స్థానికంగా జర్నలిస్టులు తమ విధులను స్వేచ్ఛగా నిర్వహించుకునేలా చూడాలని, సమస్యకు తగిన పరిష్కారం



చూపాలని స్థానిక విలేకరులు పోలీసులను కోరారు. ఫిర్యాదుపై పోలీసులు పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానిక రిపోర్టర్లు విజ్ఞప్తి చేశారు.

మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సింగరేణి భూనిర్వాసితులు



టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరల్

సింగరేణి బొగ్గు గనుల కోసం తమ భూములు, ఇళ్లను త్యాగం చేసిన మంథని నియోజకవర్గం రామగిరి మండలం లద్నాపూర్ గ్రామ నిర్వాసితుల దశాబ్దాల కల ఎట్టకేలకు నెరవేరింది.మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో గ్రామానికి చెందిన 283 కుటుంబాలకు పునరావాస పరిహారం (ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ) మంజూరైంది. మంత్రి కృషికి కృతజ్ఞతగా లద్నాపూర్ లోని శ్రీ గోదారంగనాయక స్వామి దేవాలయం వద్ద ఆయన చిత్రపటానికి మంగళవారం గ్రామస్తులు,కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా పాలాభిషేకం చేశారు. గ్రామ సర్పంచ్ వనం రామచంద్రరావు అధ్యక్షతన,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు తొగరి చంద్రయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ హాజరై పాలాభిషేకంలో పాలుపంచుకున్నారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి రొడ్డ బాపన్న పటేల్, మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ రాజ సెల్ అధ్యక్షులు కండె పోషం,రామగిరి మండలం బీసీ సెల్ అధ్యక్షులు బండారి సదానందం,మాజీ సర్పంచ్‌లు తీగల సమ్మయ్య, ఎరుకల ఓదెలు,లద్నాపూర్ ఉపసర్పంచ్ అడ్డురి శ్రీకాంత్, మాజీ ఉపసర్పంచ్ తొగరి లింగయ్య, తొట్ల మధుయ్య,తాటి ఉదయ్ కుమార్ ,వేముల కనుకయ్య,మాజీ ఎంపీటీసీ వీరగోని లక్ష్మణ్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు గొర్రె నరేష్ యాదవ్, మట్ట రాజ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బర్ల శ్రీకాంత్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వేముల సత్యం,సదానందం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమీల్,వేముల సత్యం, దుబాసి రంగయ్య ,పొన్నం సత్యం నారాయణ, తాటి శ్రీనివాస్, గండి పైడయ్య, మేడగొని రామ్ చందర్, లక్కెపురం శ్రీనివాస్ తొట్ల ప్రసాద్,గిరెవేనా ప్రవీణ్ కుమార్ యాదవ్,పులి సాయి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జనవాస ప్రాంతం మధ్యలో ఎగ్జిబిషన్ నిర్వహించకూడదని కలెక్టర్‌కు విజ్ఞప్తి..



(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)

నివాస ప్రాంతం మధ్యలో ఎగ్జిబిషన్ నిర్వహించడానికి చేస్తున్న ఏర్పాట్లపై మరియు సరైన పార్కింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్యలు శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం మరియు స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగే అవకాశం ఉన్నందున ఎగ్జిబిషన్ పెట్టకుండా ఆపగలరని జిల్లా కలెక్టర్ గారికి కాడె రఘుపతి , దొగ్గలి శ్రీధర్ తాడూరి కృష్ణ అద్దంకి శ్రీకాంత్ తో కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ ఆదర్శనగర్ వావిలాలపల్లి ప్రాంతంలో సంబంధిత నివాస ప్రాంతానికి చెందిన నివాసులు ఆ ప్రాంతాలలోని ప్రజలకు కలగబోయే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని , ఒక ప్రైవేట్ ఏజెన్సీ సంస్థ ఎగ్జిబిషన్ నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నది.. ఈ ఎగ్జిబిషన్ వల్ల పెద్ద సంఖ్యలో ప్రజలు సందర్శకులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రస్తుత ప్రదేశం ఇటువంటి భారీ జన సమూహం మరియు వాహనాల రాకపోకలకు అనుకూలంగా లేదని , బతుకమ్మ దసరా పండుగలు ఉన్నాయి కారణంగా స్థానికవాసులు ఆందోళన చెందుతున్నారని ముఖ్యంగా ఎగ్జిబిషన్ ప్రాంగణంలో కార్లు ద్విచక్ర వాహనాలు మరియు ఇతర వాహనాలకు తగినంత పార్కింగ్ సౌకర్యం అందుబాటులో లేదు.. గత కొన్ని రోజుల క్రితం అక్కడ విధులు నిర్వహిస్తున్న పోలీసులకు మీదికి దూసుకెళ్లిన సంఘటన అందరికీ తెలిసిందే కాబట్టి జనవాస ప్రాంతాలలో ఎగ్జిబిషన్ కు పరిమిషన్ ఇవ్వకూడదని జిల్లా కలెక్టర్ గారికి , పోలీస్ కమిషనర్ గారికి , మున్సిపల్ కమిషనర్ గారికి సమన్వయంగా కోరుచున్నాము..

బోయిన్‌పేట గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ మరియు నాకా బందీ కార్యక్రమం..

టి సత్యనారాయణ గౌడ్ ప్రత్యక్షసాక్షి మంథని రూరల్

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, సోమవారం రాత్రి పెద్దపల్లి జిల్లా మంథని పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయిన్‌పేట గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ మరియు నాకా బందీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ గోదావరిఖని రమేష్, సీఐ మంథని బుద్దె స్వామి తదితర అధికారులు పాల్గొన్నారు. ప్రాంతంలో శోధన నిర్వహించి, 110 లీటర్ల గుడుంబా (అక్రమ స్వేదన మద్యం) ను స్వాధీనం చేసుకుని, నిందితులపై 3 కేసులు నమోదు చేశారు.

అదేవిధంగా, ద్విచక్ర వాహన ఉల్లంఘనలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టి, 35 బైక్‌లను స్వాధీనం చేసుకుని, 8 పెట్టీ కేసులు నమోదు చేశారు. ఏసీపీ గోదావరిఖని, మంథని సీఐ బోయిన్ పేట గ్రామస్థులతో మాట్లాడి, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవశ్యకత, మాదకద్రవ్య దుర్వినియోగ నివారణ మరియు ఇతర సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. అక్రమ మద్యం



మరియు ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ఎన్. సందీప్ కుమార్) సబ్-ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి.ఎస్. మంథని ముత్తారం ఎస్సై రవికుమార్, రామగిరి ఎస్సై శ్రీనివాస్, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఎత్తొండా సహకార సంఘం నూతన పాలకవర్గం ఎన్నిక





యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండలం ఎత్తొండా గ్రామంలో ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసిన ఎత్తొండ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పి ఎ సి ఎస్)నూతన పాలకవర్గ ఎన్నిక నేడు ప్రశాంతంగా ముగిసింది. మండల సహకార శాఖ అధికారి, ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికలో డైరెక్టర్లుగా ఎన్నికైన వారిలో నుంచి చైర్మన్, వైస్ చైర్మన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన పాలకవర్గం వివరాలు

నూతనంగా ఎన్నికైన 12 మంది పాలకవర్గ సభ్యులు అందరి సమక్షంలో జరిగిన సమావేశంలో చైర్మన్ వైస్ చైర్మన్ గారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారితో పాటు 12 మంది సభ్యులు కమలవర్ వెంకటేష్, మన్నె సాయిలు, అగ్గు హనుమంతు, మేతరి లక్ష్మమ్మ,బోనగిరి శ్యాంసుందర్, అలపాటి లక్ష్మి, జి పార్వతి, జీ తుకమ్మ , ఆర్ రాధిక,బొధన్ ఆనంద్, ఎం పని కుమార్, హెచ్ అశోక్, ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ వెంకట సుబ్బారావు మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించిన డైరెక్టర్లకు, రైతులకు కృతజ్ఞతలు. సహకార సంఘాన్ని లాభాల బాటలో నడిపిస్తాను. రైతులకు రుణాలు, ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచి, ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తాను" అని హామీ ఇచ్చారు. ఎన్నిక అనంతరం నూతన పాలకవర్గానికి మండల నాయకులు, గ్రామ పెద్దలు, రైతులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా 12 మంది పాలకవర్గానికి శాలువాతో సత్కరించి పూలమాలవేసి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అధికారులు, సర్పంచులు రొట్టె పుష్ప బాయి, విట్టల్ , ఎస్కే గౌస్ , గైని వీరామణి, అర్జున్ , బి అనిత, చందు , చైర్మన్లు, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

డిఆర్ఓ క్షేత్రస్థాయి పర్యటన.. అధికారులకు కీలక ఆదేశాలు..

యాదవరావు ప్రత్యక్ష సాక్షి పోతంగల్

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలో మంగళవారం రోజు మధ్యాహ్నం 12:00 గంటలకు, (డిఆర్ఓ)గీతా మేడం, జిల్లా రెవెన్యూ అధికారి తహసీల్ కార్యాలయం, పోతంగల్ వద్ద సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశంలో తాసిల్దార్ సందీప్ , ఎంపీడీవో చందర్ , ఏ ఈ ఆదర్శ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.అనంతరం (డిఆర్ఓ) పోతంగల్ మండలంలోని కొడిచర్ల ఇసుక రీచ్ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. ఈ క్షేత్ర స్థాయి పరిశీలనలో మండల సర్వేయర్ మరియు మండల గిర్దావర్ తదితరులు పాల్గొన్నారు.



కాగ్నిజెంట్‌లో జ్ఞానోదయ విద్యార్థిని సహశ్రీ కి ఉద్యోగం



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీహౌహౌపీజీ కళాశాల విద్యార్థిని ఐతే సహశ్రీ హైదరాబాద్‌లోని ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ కాగ్నిజెంట్‌హౌలో ఉద్యోగం సాధించిందిహౌహౌఈ సందర్భంగా మంగళవారం కళాశాల కరస్పాండెంట్ ఇల్లేందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో సహశ్రీని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఇల్లేందుల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు స్కిల్స్‌ను అభివృద్ధి చేసుకోవడం ఎంతో అవసరమని అన్నారు ప్రస్తుత పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్ స్కిల్స్‌హౌహౌటెక్నికల్ స్కిల్స్ సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించుకుంటే మంచి ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని తెలిపారుహౌహౌకళాశాలలో విద్యార్థులకు విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు సహశ్రీ సాధించిన ఉద్యోగం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకట కుమార్ అధ్యాపకులు రవి గంగాధర్‌హౌహౌవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సాహితీ భోజుడు వైరాగ్యం..



ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

తమ అనుభవాలను కుటుం బానికి పంచి, కుటుంబ సభ్యుల ఎదుగుదలలో సీనియర్ సిటిజన్స్ పోషించే పాత్ర గణనీయమైనదని ముఖ్య అతిథి సీనియర్ టిడిపి నేత గొర్రెపాటి గోపీ చంద్ అన్నారు. మచిలీ పట్నం నుండి వెలువడు తున్న సీనియర్ సిటిజన్ వాణి పత్రిక వ్యవస్థాపకులు మరియు సంపాదకులు పునుకొల్లు సత్యనారాయణ జన్మదినోత్సవం మరియు పత్రిక 16వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా మచిలీపట్నంలోని బెల్ కంపెనీ ఎంప్లాయిస్ వారి జి.బి.వి.సుబ్బరాయ శర్మ మెమోరియల్ ఆడిటోరి యంలో మంగళవారం రోజున జరిగిన సభకు ముఖ్య అతిథిగా హాజరై సీనియర్ సిటిజనులను ఉద్దేశించి మాట్లాడారు. కరీంనగర్ కు చెందిన భవానీ సాహిత్య వేదిక అధ్యక్షులు కవి రచయిత విమర్శకులు శతాధిక గ్రంథ ప్రచురణకర్త వైరాగ్యం ప్రభాకర్ సాహిత్య రంగంలో చేస్తున సాహిత్య సేవలను, భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ సంస్థ అధ్య క్షులుగా ఎన్నో ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలను ప్రచు రించి, మరెందరో కవులకు వేదికగా నిలిచి,తన సంస్థ ద్వారా ప్రముఖులనెందరినో సత్కరించిన వైరాగ్యం ప్రభాకర్ ను "సాహితీ భోజుడు" బిరుదుతో ఘనంగా సత్కరించారు. సీనియర్ సిటిజన్ వాణి పత్రిక సంపాదకులు సత్యనారాయణ, సీనియర్ బిజెపి నేత ధూళిపాల శ్రీరామచంద్రమూర్తి, కార్మిక రత్న బోనగిరి రాజారెడ్డి ప్రముఖ కవి గాయకులు జనశ్రీ జనార్ధన్, సభా నిర్వా హకులు కావ్యసుధల చేతుల మీదుగా ఈ సత్కా రాన్ని స్వీకరించిన సంద ర్భాన్ని పురస్కరించుకొని కరీంనగర్ కు చెందిన కవులు సాహితీవేత్తలు అభినందనలు తెలిపారు.

రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం..

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

నరేంద్ర మోడీ 25 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా నెలరోజుల సేవా సంకల్ప అభియాన్ లో భాగంగా ఓబీసీ మోర్చారాష్ట్ర అధ్యక్షులు గంధ మల్ల ఆనంద్ గౌడ్ గారి ఆదేశానుసారం ఈరోజు ఉదయం శివనగర్ మండల పరిధిలోని కిల వరంగల్ జంక్షన్ వద్ద బిజెపి ఓబీసీ మోర్చా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణ రవీందర్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ , ఓబిసి మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షులు కూచన క్రాంతి కుమార్ హాజరై ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,ప్లా కార్డ్స్ ని ప్రదర్శిస్తూ తప్పకుండా హెల్మెట్ ధరించాలని,వాహనదారులకు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చ జిల్లా పదాధికారులు లిబండి సుజాత పేరాల భాస్కర్, జెట్టింగ్ శివప్రసాద్ తాళ్ల పల్లి శ్రీనివాస్, మెంతుల యాదగిరి, వల్లే రమేష్, ముత్తినేని లక్ష్మణ్, బోడో కుంట్ల



శివశంకర్ బిజెపి జిల్లా సీనియర్ నాయకులు ఎరుకల రఘునారెడ్డి ఆడెపు వెంకటేష్, శివనగర్ మండలాధ్యక్షులు మొహమ్మద్ రఫీ, మండల నాయకులు సూర శ్రీను, వైట్ల గణేష్, సుంచు కేశవ్,చంద్రమోహన్, వీరస్వామి, ప్రభాకర్, విజయ్, సతీష్, శ్రీనివాస్ మహిళా నాయకులు మార్త ఉషారాణి,బేబక్క తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కలెక్టర్ కు వినతి.. రాగుల శిరీష...

ప్రత్యక్ష సాక్షి కరీంనగర్ టౌన్

బద్దిపల్లి మరియు వెలి చాలా గ్రామంలో నిర్మించిన 2500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు జనసేన పార్టీ వీర మహిళ నాయకురాలు రాగుల శిరీష , గుండ శకుంతల , కందకట్ల స్వరూప కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.. అనంతరం వారు మాట్లాడుతూ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ పేరుతో2500 వందల ఇండ్లు బద్దిపల్లి మరియు వెలిచాల గ్రామంలోనిర్మించారు.. కానీ ఆ ఇండ్లలో ఎవరు కూడా నివసించడం లేదు.. అవి నీరు ప్రయోగంగా ఉన్నాయి... నిరుపయోగంగా ఉన్న ఇండ్లను అర్హులైన అందరి వారికి మంజూరు చేయించాలని జిల్లా కలెక్టర్ గారికి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు.. అంతేకాక ప్రభుత్వం వితంతువులకు మరియు ఒంటరి మహిళలకు ఈ ఇందిరమ్మ ఇల్లు



కేటాయిస్తే వారిని కూడా ఆదుకున్నట్లు ఉంటుందని మేము కలెక్టర్ ద్వారా ప్రభుత్వాన్ని సమన్వయంగా కోరుతున్నామని తెలిపారు..

కాళేశ్వరం నూతన ఎస్సైగారికి కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ప్రసాదం అందచేత..

కాళేశ్వరం కిషన్ ప్రత్యక్ష సాక్షి

ఇటీవల కాళేశ్వరం సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్(ఎస్సై) గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇష్టబోయిన సురేష్ గారిని మార్యద పూర్వకంగా కలిసి సాల్వాతో సన్మానించి, కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ప్రసాదం అందచేసిన ఎస్సై సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాపు,యూత్ కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల సంతోష్, వార్డు మెంబెర్ పానేం సంతోష్...



printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com